
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
సోమవారం 11 ఆగష్టు 2025





## అవినీతి అడ్డాగా మారిన
# దేవాదాయ శాఖ కార్యాలయం

- అధికార దుర్వినియోగం, ముడుపుల వేట
- ఉద్యోగులపై బెదిరింపులు, హుండీ అక్రమాలపై సంచలన ఆరోపణలు

**సంగారెడ్డి,మేజర్ న్యూస్.**

ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయం సూపరింటెండ్ వి. శివరాజ్ అక్రమాలకు అడ్డాగా మారిందని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈయన అధికారం దుర్వినియోగం చేస్తూ పలు రకాల అవినీతికి పాల్పడుతున్నారని, శాఖను పూర్తిగా గందరగోళం లోకి నెట్టేశాదని ఫిర్యాదులు వెల్లువెత్తు తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, శివరాజ్ హుండీ లెక్కలలో అక్రమాలు, సొంత ఇష్టానుసారంగా ఓపెనింగ్‌లు నిర్వహిస్తున్నాడు. ప్రతి ఫైల్‌కు ముడుపులు, లేకుంటే ఏ పని జరగదన్నది ఉద్యోగుల వాదన. దేవాలయ పథకాల పేరుతో పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు




మిగతా 2 లో..

## జిల్లా వ్యాప్తంగా జ్వర సర్వే పకడ్బందీగా
# నిర్వహించాలి

- కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి
- కౌడిపల్లిలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ తనిఖీ
- కౌడిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ మేజర్ న్యూస్**

మూడు రోజులకు మించి జ్వరంతో బాధపడుతున్నట్లయితే తక్షణమే దగ్గరలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులతో పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రోగులకు సూచించారు. ఆదివారం కౌడిపల్లి మండలం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్, ఏఎన్ సీ, ఇన్ పేషెంట్, మందుల స్టాక్ రిజిస్టర్, తదితర రిజిస్టర్ లను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జ్వర సర్వేను నిర్వహించడం

మిగతా 2 లో..

## గడువులోగా ఇందిరా మహిళా శక్తి
## భవనం నిర్మాణం పూర్తి కావాలి.
## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులు గడువు తేదీలోగా త్వరితగతిన పూర్తి చేసి ఉపయోగం లోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో బోధన్ రోడ్ లో గాంధీనగర్ ఏరియాలో గల ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముందుగా నిర్మాణ పనులపై కలెక్టర్ మ్యాప్ పరిశీలిస్తూ సంబంధిత కాంట్రాక్టర్ ను పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు., నవంబర్ నాటికి నిర్దేశిత గడువు తేదీలోగా పనులు పూర్తి చేయాలని ఈ.ఈ.పీఆర్ ని ఆదేశించారు.



## అధికారుల నిర్లక్ష్యం ప్రభుత్వ భూములపై
# అక్రమ కబ్జాలు

- కొండాపూర్ మండలంలో కోట్ల రూపాయల విలువైన పార్కు స్థలాలు, పంచాయతీ భూములు ఆక్రమణ
- ఫిర్యాదులు చేసినా స్పందన లేని జిల్లా, మండల స్థాయి అధికారులు

**కొండాపూర్ మెజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలో ప్రభుత్వ భూములపై జరుగుతున్న ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై






మిగతా 2 లో..

# జిల్లా వ్యాప్తంగా జ్వర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



(మొదటి పేజీ తరువాయి..)

జరుగుతున్నదని, అయితే వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు సంభవిస్తున్నాయని, ప్రజలు సీజనల్ వ్యాధుల వల్ల ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను జ్వరం వచ్చినప్పుడు తక్షణమే డాక్టర్ ను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని చెప్పారు. ప్రత్యేకించి 3 రోజులకు మించి జ్వరం ఉన్నట్లయితే నిర్లక్ష్యం చేయకుండా దగ్గర్లో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చి డాక్టర్ తో చూయించుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులతో పాటు, అన్ని రకాల జబ్బులకు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అంతేకాక అవసరమైన మందులు సైతం సిద్ధంగా ఉన్నాయని, అందువల్ల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు వారి పరిధిలో ఎప్పటికప్పుడు జ్వరపీడితులను గమనిస్తూ ఉండాలని, ఆశ, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ఎప్పటికప్పుడు



గ్రామాల నుండి సమాచారాన్ని సేకరించి వైద్యం అందించే విధంగా సిద్ధంగా ఉండాలని, ఇందుకు గాను మందులతో పాటు, ఇతర పరీక్షలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.కౌడిపల్లి మండలంలో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనాన్ని పరిశీలించి, నాణ్యత ప్రమాణాలతో సెప్టెంబర్ నాటికి పనులు పూర్తి చేయాలని ఈఈ టిజిఎంఐడిసి ని ఆదేశించారు. కౌడిపల్లిలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను తనిఖీ చేసి, వంటగది, నిల్వ గది నిర్వహణ, శుభ్రత మరియు త్వరగా పాడైపోయే వస్తువుల నాణ్యత మొదలైన వాటిని తనిఖీ చేశారు. నాణ్యమైన మేనూ అందించడంతోపాటు గుణాత్మక విద్య బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అడ్డాగా మారిన దేవాదాయ శాఖ కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి..)

ఆరోపణలు.అసభ్య పదజాలం, బెదిరింపులతో సిబ్బందిని దెబ్బతీస్తున్నాడు.ఓ ఉద్యోగి మానివేశంకి కూడా ఈయనే కారణమని సమాచారం.ఇస్నాపూర్‌లో కోటి 80 లక్షల విలువైన ఇల్లు కొనుగోలు, ఆదాయానికి మించిన ఆస్తులపై అనుమానాలు.ఔట్‌సోర్సింగ్ మహిళా ఉద్యోగిని మాత్రమే ఉపయోగించి కార్యాలయం మొత్తం ఆమె చేత రాయించి, మిగిలిన సిబ్బందిని నిర్లక్ష్యం చేస్తున్నాడు.బంధుత్వాల ద్వారా పథకాల మంజూరు చేసి, ఒక ఒక్క పనికి ?40,000 %- ?%50,000 వరకు తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఇలాంటి అక్రమాలపై పలు సంఘాలు, దేవాలయ ప్రతినిధులు, స్థానికులు గతంలోనే ఫిర్యాదులు చేసినా, వాటిని ముడుపుల సహాయంతో మాయ చేయించాడన్నది ప్రచారం. తాజాగా బాధితులు ప్రముఖ పత్రికలతో సహా, ప్రభుత్వ విభాగాల వద్ద ఫిర్యాదు చేసి శివరాజ్‌ను సస్పెండ్ చేసి, మదక జిల్లా నుంచి వెంటనే బదిలీ చేయాలని కోరుతున్నారు.ఇప్పటికే అర్చక సంఘాలు, ఉద్యోగుల సంఘాలు, స్థానిక దేవాలయ కమిటీలు కూడా ఈ వ్యవహారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాయి. వారి విజ్ఞప్తి ప్రకారం "ఇంతటి అవినీతిపరుడికి పట్టు వేయకుండా వదిలేస్తే, శాఖ పట్ల ప్రజలకు నమ్మకం పోతుంది" అని గట్టిగా హెచ్చరిస్తున్నారు.

# అధికారుల నిర్లక్ష్యం ప్రభుత్వ భూములపై అక్రమ కబ్జాలు

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు కళ్ళు మూసుకున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలు రోజులుగా, పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై ప్రజల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ముని దేవుని పల్లి. మహ్మదాపూర్ శివారులో అక్రమ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్లు .రైతులకు తీవ్ర ఇబ్బందులు మల్కాపూర్ శివారు, నేషనల్ హైవే పక్కన కోట్ల విలువైన పార్కు స్థలం ప్రైవేట్ వ్యక్తుల కబ్జా పంచాయతీకి ఇవ్వాల్సిన 10ల భూమి ఆక్రమించి ప్రహరీ గోడలు నిర్మాణం

***27 జూలై, 6 ఆగస్టు తేదీల్లో కథనాలు వచ్చినా స్పందన లేదు***

జిల్లా కలెక్టర్, మండల అధికారులు ఫిర్యాదులు అందుకున్నప్పటికీ, స్థల పరిశీలన చేయలేదు "అధికారుల కళ్లముందే కోట్ల విలువైన ప్రభుత్వ భూములు దోచుకుంటున్నారు. ఇది తెలియకుండా జరుగుతుందా? లేక తెలియజేసినా పట్టించుకోవడం లేదా" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కలెక్టర్ తక్షణం విచారణ జరిపి, అక్రమ నిర్మాణాలను కూల్చి, ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రోడ్డు లేని తండా.. వీపుపై బాలింత జీవనదృక్పథానికి నిదర్శనం!

## నాగలిగిద్ద మండలంలో మానవతా హెూదా నిలిపిన ఇ. ఎం టీ సంగ్ శెట్టి

**నాగలిగిద్ద, ఆగస్టు 10:మేజర్ న్యూస్.**

మానవతకు మారుపేరు అనిపించుకున్న ఘటన ఒకటి నాగలిగిద్ద మండలంలో చోటు చేసుకుంది. రోడ్డు సదుపాయం లేని మారుమూల తండాలో వర్షం తాళలేక, బాలింతను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు సంఘ్ శెట్టి తన వీపుపై మోసుకెళ్లిన సంఘటన హృదయాన్ని కదిలిస్తోంది.నేడు ఉదయం నాగలిగిద్ద మండలం శాంతినగర్ గ్రామపంచాయతీ పరిధిలోని మున్యా తండాలో నివసించే కౌశిబాయికు ప్రసవ నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు కాల్ చేశారు. ఇ ఎం టీ సంఘ్ శెట్టి ఘటన స్థలానికి చేరుకునేలోపే మహిళ పురుడుపోయి, అక్కడికక్కడే ఆడ శిశువుకు జన్మనిచ్చింది.



వర్షంలో వీపుపై 2 కిలోమీటర్లుఅయితే, తండాలోకి వెళ్లే రహదారి లేకపోవడంతో అంబులెన్స్ 2 కిలోమీటర్ల దూరంలోనే నిలిచిపోయింది. పైగా వర్షం కురుస్తుండటంతో పరిస్థితి మరింత దయనీయమైంది.ఈ సమయంలో ఇ ఎం టీ సంఘ్ శెట్టి తండ్రి సమానంగా బాధ్యతను తీసుకొని బాలింతను తన వీపుపై మోస్తూ, పొలమార్గాల్లోంచి పాదయాత్రగా అంబులెన్స్ వరకు తీసుకెళ్లారు.ద్రప్రాణాలను కాపాడే పథకం కానీ మారుమూల ప్రాంతాల్లో మాత్రం ఇంకా వ్యథ ఈ ఘటన ఒకవైపు ఇ ఎం టీ ల మానవతా విలువలను, సేవా తత్పరతను నింపగా, మరోవైపు ఇంకా ఎన్నో తండాలు ప్రాథమిక రహదారి సదుపాయం లేక వణికిపోతున్న వాస్తవాన్ని గుర్తు చేస్తోంది.ప్రభుత్వం అందించే మధ్యంతర ఆరోగ్య సేవలు అందుబాటులో ఉన్నా, వాటి ప్రయోజనం పూర్తిగా ప్రజలకు అందాలంటే బేసిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ తప్పనిసరి అని ప్రజాప్రతినిధులకు ఈ ఘటన ఒక బుద్ధి గుణపాఠంగా మారుతోంది.

## పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి..

**సంగారెడ్డి మేజర్ న్యూస్.....**



జహీరాబాద్ పట్టణం మున్సిపాలిటీలో అయిదు గ్రామ పంచాయతీల విలీనంతో పట్టణ విస్తీర్ణం బాగా పెరిగి పోయింది జాహిరాబాద్ పట్టణంలో షాపింగ్ మాల్ లు బాగా పెరిగిపోయాయి పట్టణం పెద్ద వాణిజ్య కేంద్రంగా తయారైంది దింతో ప్రజలు ఏది కోనాలన్న పట్టణానికి రావాల్సిందే మరియు చుట్టూ ప్రక్కల పరిశ్రమలు విస్తరించడం జాహిరాబాద్ పట్టణం అంతర్ రాష్ట్ర కేంద్రం ఎక్కడికి వెళ్లాలన్న పట్టణం మీదుగానే ప్రయాణిస్తుంటారు పట్టణంలో ఎక్కడ చూసిన రోడ్లన్నీ వాహనాలతో రద్దీగా ఉంటున్నాయి రోడ్లపై వాహనాలు ఎక్కడా పడితే అక్కడ నిలిపి వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి వాహనదారులు ఎక్కడా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదు దింతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గతంలో ఎన్నో సార్లు కోరడం జరిగింది,ట్రాఫిక్ అవస్థలను గుర్తించి ప్రజల సౌకర్యార్థం పట్టణంలో వెంటనే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను నియంత్రించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం డిమాండ్ చేశారు.

## గ్రామీణ ప్రాంతాల్లో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం



**పటన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

జిన్నారం మేజర్ న్యూస్:గ్రామీణ ప్రాంతాల్లో నూతన దేవాలయల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తూ.. ప్రతి ఒక్కరిలో దైవభక్తిని పెంపొందిస్తున్నామని పటన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం, మంత్రికుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అమీన్ పుర్ మాజీ ఎంపీపీ దేవానందం, గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, ఎస్ ఐ కిష్టారెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి



రామచంద్రాపురం పట్టణంలోని మందుమూల గ్రామంలో ఐదుగుల్ల బోనాల ఉత్సవాల్లో అమ్మవారి దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి మాజీ కార్పొరేట్ ఉంటా అంజయ్య కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు





## శ్రీ కృష్ణ నగర్‌లో వీరశైవ లింగాయత్

# ఆత్మీయ సమ్మేళనం

## నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులు



**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

శ్రీ కృష్ణ నగర్ (సిద్దాపూర్ కాలనీ)లో ఆదివారం వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంఘ ఐక్యత, పరస్పర సహకారం లక్ష్యంగా నిర్వహించిన ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నందిగారి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా నూరేందర్, ఉపదేషుడిగా మధు, కోశాధికారిగా నర్సింహాలు, ప్రచార కార్యదర్శిగా కళ్యాణ్ రాజు బాధ్యతలు చేపట్టారు.సమ్మేళనానికి రాష్ట్రస్థాయి నుంచి శివరాజ్ పటల్, జిల్లా స్థాయి నుంచి అంమిశెట్టి జయప్రకాశ్, సదాశివపేట అధ్యక్షుడు గాంధీగే రాజు, కోశాధికారి రచన్న, విజయ్, రవి హాజరయ్యారు.వాటితో పాటు శ్రీ కృష్ణ నగర్ కాలనీ వాసులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.సభ ముగింపులో సభ్యులు పరస్పర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, సంఘ అభివృద్ధికి ఐక్యంగా పనిచేస్తామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వీర శైవు లు మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణానగర్‌లో సంఘ ఐక్యతకు నిదర్శనం

### పట్టణాల్లో మాత్రం నిశ్శబ్దమే? వీరశైవ లింగాయత్ సమాజం కార్యక్రమాలపై సభ్యుల మధ్య అసంతృప్తి

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

కృష్ణానగర్ (సిద్దాపూర్ కాలనీ), సదాశివపేటలో వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించింది. ఇటీవల నూతనంగా ఎన్నికైన కృష్ణానగర్ కార్యవర్గ సభ్యులను ఈ సందర్భంగా సమాజం తరపున ఘనంగా సన్మానించారు.అధ్యక్షుడిగా ఎన్నికైన నందిగారి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు ు ప్రధాన కార్యదర్శి నూరేందర్, ఉపదేషుడు . మధు, కోశాధికారి నర్సింహాలు, ప్రచార కార్యదర్శి కళ్యాణ్ రాజు లను సమాజ పెద్దలు అభినందించారు. సభ్యుల మధ్య ఐక్యత, చొరవ స్పష్టంగా కనిపించింది.కానీ... సంగారెడ్డి జిల్లాకు సంబంధించిన పట్టణ స్థాయిలో కార్యకలాపాలు లేకపోవడంపై పలువురు సభ్యులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.“పేరుకే జిల్లా స్థాయి అధ్యక్షుడు, కార్యదర్శి ఉన్నా ు పట్టణంలో ఒక్క కార్యాచరణా లేదంటే ఎలా?” అని ప్రశ్నిస్తున్నారు. గ్రామాలు, కాలనీల్లో చురుకుగా కార్యక్రమాలు నిర్వహిస్తుంటే, పట్టణాల్లో మాత్రం ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకపోవడం సంఘంలో సఖ్యత లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. సమాజం బలోపేతానికి స్థానిక కార్యకలాపాలే అవసరంసభ్యులు చెబుతున్నదేమంటే “సంఘాన్ని బలోపేతం చేయాలంటే పట్టణాలు, గ్రామాల్లో వేదికలు ఏర్పాటు చేయాలి. కలిసికట్టుగా ఉండేందుకు సంకల్ప సమావేశాలు, ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలి. లేదంటే, జిల్లా స్థాయిలో ఉండే నాయకత్వం కేవలం పేరుకే పరిమితం అవుతుంద అని అభిప్రాయ పడుతున్నారు.కృష్ణానగర్ లో జరిగిన కార్యక్రమం ఒక మంచి నమూనా అని, ఇలాంటి చర్యలు ప్రతి మండలంలో, ప్రతి పట్టణంలో కొనసాగితేనే సమాజం నూతన దిశగా సాగుతుందన్నది సభ్యుల సూచన



### ఘనంగా మంత్రి కుంట పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో

# పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**జిన్నారం మేజర్ న్యూస్:**
గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మంత్రి కుంటలో గ్రామస్తుల ఆధ్వర్యంలో వేదమంత్రాల మంత్రోచ్ఛారణ మధ్య శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించరు. ఈ పవిత్ర వేడుకకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి, వెంకటేశం గౌడ్, ప్రకాశం చారి తదితరులు హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. దేవాలయ నిర్మాణానికి చిమ్ముల గోవర్ధన్ రెడ్డి 1,00,116 రూపాయల విరాళం అందజేస్తూ, గ్రామ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల ప్రోత్సాహానికి ఎల్లప్పుడూ తోడ్పడుతూ అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకలు అని అన్నారు. ఈ కార్యక్రమంలోబి ఆర్ స్ పార్టీ మండల అధ్యక్షులు నాయికోటి రాజేష్, మాజీ సర్పంచ్లు సురేందర్ గౌడ్, జనార్ధన్, ఆంజనేయులు, నరేందర్, కదీర్,శ్రీనివాస్ రెడ్డి,బశెట్టి రాజు,శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ స్ పార్టీ నాయకులు పెంటేష్, మోహన్, శ్రీధర్ గౌడ్,నగేష్, భీమ్ రావు, శ్రీకాంత్ గౌడ్,గణేష్, రాజు గౌడ్, సాయి భరత్,శ్రీనివాస్ గౌడ్, మల్లేష్, శ్రీనివాస్, అనిల్, శేఖర్, అది ఆంజనేయులు,నిఖిల్ గౌడ్, గోపాల్, నర్సిములు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూమిని నమ్ముకుంటే నష్టం లేదు మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి

**అందోల్ మేజర్ న్యూస్:**




భూమిని నమ్ముకొని పెట్టుబడులు పెడితే ఎలాంటి నష్టం ఉండదని, దానికి ఉదాహరణ నేనేనని ఫిలిం యాక్టర్, మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి అన్నారు. ఆదివారం జోగిపేట శివారులోని ఆలయం రియాల్టీ వెంచర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తాను గతంలో తక్కువ డబ్బులతో భూములు కొనుగోలు చేయడం ద్వారా ప్రస్తుతము అవి కోట్లలో రేట్లు వచ్చాయని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ భూములు తీసుకోవడంలో వెనుకడుగు వేయకూడదన్నారు. భూమిపైన పెట్టుబడులు పెడితే అవి పెరుగుతాయి తప్ప తగ్గావున్నారు. శిల్పా, ఆలయం రియాల్టీ ప్రాజెక్టులు సంయుక్తంగా చేపడుతున్న వెంచర్ ను కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. తక్కువ రేటుకు డబుల్ బెడ్ రూమ్, విల్లాలు నిర్మించి ఇస్తున్నారని ఆయన అన్నారు. ఆలయం రియాల్టీ ప్రాజెక్టు యాజమాన్యం నమ్మకంతో పని చేస్తారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం రియాల్టీ ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ కోట శ్రీనివాస్ రెడ్డి, చైర్ పర్సన్ లక్ష్మి, ఆలయం రియాల్టీ ప్రాజెక్టు ఆఫీసర్స్ భరత్, మురళీకృష్ణ, మిస్బా, శ్రీనివాస్, గౌరీ శంకర్, శివకుమార్ తదితరులు

## మైనంపల్లి, పూజల ను విమర్శించే అర్హత చక్రధర్ గౌడ్ కు లేదు

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గరిపల్లి రాములు

**సిద్దిపేట రూరల్ మేజర్ న్యూస్:**
మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును, పూజల హరికృష్ణ ను విమర్శించే నైతిక హక్కు చక్రధర్ గౌడ్ కు లేదని కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు గరిపల్లి రాములు హెచ్చరించారు. ఆదివారం పుల్లూరు గ్రామ స్టేజి వద్ద కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ కబ్జాలు, బ్రోకరిజం చేసే చక్రధర్ గౌడ్ కు మైనంపల్లి హనుమంతరావును, పూజల హరికృష్ణ లను విమర్శించే హక్కు నీకు లేదని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం చక్రధర్ గౌడ్ ఎప్పుడైనా కష్టపడ్డాడా అని ప్రశ్నించారు. పొద్దున ఒక పార్టీ, రాత్రి ఒక పార్టీ తన అవసరాల కోసం పార్టీలు మారడం తెలిసిన వ్యక్తి చక్రధర్ గౌడ్ అని అన్నారు. భూ కబ్జాలు యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేయడం తెలిసిన వ్యక్తి చక్రధర్ గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బండి శివకుమార్, మండల నాయకులు మైపాల్ రెడ్డి, పుల్లూరు గ్రామం శాఖ అధ్యక్షులు పుల్లూరు కనకయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్యార రఘుపతి, బిట్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## మండల నాయకులకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస**
రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి సహోదరుని కుమార్తె వివాహానికి మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరు కావాలని శనివారం నాడు మండల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వివాహ ఆహ్వాన పత్రికను ఇవ్వడం జరిగింది అనంతరం రక్షాబంధన్ పండుగ సందర్భంగా మంత్రి గారికి మహిళలు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈయొక్క కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్ మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ ఫైలేరియా మరియు నులిపురుగులు నిర్మూలన కార్యక్రమము

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



ఎం ఎల్ సి అంజిరెడ్డి ఆధ్వర్యంలో సాయి నగర్ కాలనీ యందు మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమం జరిగినది . ఇట్టి కార్యక్రమానికి హాజరైన జాయింట్ డైరెక్టర్ ఎన్ సి వి బి డి సి డా . అమర్సింగ్ నాయక్ , జిల్లా వైద్యాధికారి డా . నాగ నిర్మలా ,డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డా .సునంద ,జిల్లా మలేరియా అధికారి డా. ప్రవీణ్ ,జిల్లా సర్విల్లన్స్ అధికారి డా. మనోహర్ రెడ్డి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామచంద్రపురం వైద్యాధికారి డా. శశికర్ , మహేశ్వర మెడికల్ కాలేజీ నుంచి జూనియర్ డాక్టర్లు మరియు జిల్లా వైద్యసిబ్బంది పాల్గొనడం జరిగినది .

## ఘనంగా గొల్ల,కురుమల బోనాలు....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**
మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో గొల్ల కురుమల ఆధ్వర్యంలో ఆదివారం బీరప్ప స్వామివారు, సౌడాలమ్మ అమ్మవార్ల బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. గొల్ల కురుమలు స్వామివారికి ఇంటింటికి బోనం చేసి మహిళలు నెత్తినెత్తి ఊరేగింపుగా ఒగ్గు కళాకారుల డోలు వాయిద్యాలు విన్యాసాలతో స్వామివారి గుడి వద్దకు చేరుకొని స్వామివారి కి బోనాలు నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా గొల్ల కురుమలు మాట్లాడుతూ శ్రావణమాసం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సాంప్రదాయంగా చేసుకునే ఈ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. స్వామి వార్ల దీవెనతో గ్రామంలో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండి పాడిపంటలు సమృద్ధిగా పండి గ్రామ ప్రజలు, గొల్ల కురుమ కులస్తులు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ పెద్దమనుషులు కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య



### బీసీ రిజర్వేషన్ల అమలుకు

# పార్లమెంట్ లో చట్టం చేయాలి

**కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర బీజేపీ ఎంపీలు ఒత్తిడి చేయాలి..**
**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ డిమాండ్..**



**దుబ్బాక మేజర్ న్యూస్:**
దుబ్బాక మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ బస్టాండ్ ఆవరణలో నిరసన కార్యక్రమం చేశారు. అనంతరం సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కొరకు పార్లమెంట్లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదం చేసే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు ఒత్తిడి తీసుకురావాలని లేకుంటే బీసీలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేసేందుకు అసెంబ్లీలో బిల్లు పాసై గవర్నర్ కు పంపిన ఆమోదం తెలపకుండా నాన్చుడు ధోరణి అవలంబించడం సరైనది కాదని విమర్శించారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అమలుకు సామాజిక న్యాయానికి కులగననకు సంపూర్ణ వ్యతిరేకమని రాజ్యాంగానికి కూడా వ్యతిరేకమైన పార్టీ బిజెపి అని విమర్శించారు.మనవాద రాజకీయాలు చేస్తూ 42 శాతం బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను సాకుగా చూపి అడ్డుకుంటున్నారని విమర్శించారు.బీసీ రిజర్వేషన్లలో హిందువులు కూడా ఉంటారనే దానిని గుర్తించడం లేదని ఎద్దేవా చేశారు.బిజెపి పార్టీ ద్వంద వైఖరి అవలంబిస్తుందని విమర్శించారు.గుజరాత్ ఉత్తరప్రదేశ్ రాజస్థాన్ రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రానికి ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. బీసీలకు 42% రిజర్వేషన్ల ఆర్డినెన్స్ పై గవర్నర్ న్యాయ పరిశోధనల పేరుతో కావాలనే బిల్లును పక్కకు పెట్టారని విమర్శించారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదానికి పెడితే ఏ పార్టీ వ్యతిరేకిస్తుందో బయట పడుతుందని అన్నారు. రాజ్యాంగంలో కులాల ప్రస్తావనే లేదని వెనుకబడిన సామాజిక తరగతుల వారికి రిజర్వేషన్లు ఇవ్వాలనే ప్రస్తావన మాత్రమే ఉందని గుర్తు చేశారు.ఇప్పటికైనా కేంద్రంలోనీ బిజెపి ప్రభుత్వం తెలంగాణ బీసీల పట్ల వివక్ష మానుకొని 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి బీసీలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధపడతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ నాయకులు సాజిద్ మహేష్ శ్రీనివాస్ ఎల్లారం రవి రాజు నర్సింలు శ్రీనివాస్ ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## 42% బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంట్లో చట్టం చేయాల్సిందే

### సీపీఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**
42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చట్టం చేసి అమలు చేయాల్సిందేనని, రిజర్వేషన్లకు మతం రంగు పులమడం సిగ్గుచేటనీ , బిజెపి పార్టీ ద్వంద వైఖరి విడనాడాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. %జజూఎ% రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేడు సదాశివపేట పట్టణంలో అంబేద్కర్ చౌక్ దగ్గర బీసీ రిజర్వేషన్ల కోసం చట్టం చేసి వెంటనే అమలు చేయాలని, తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా %జ% ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ తీర్మానం చేసి 42% బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రానికి ఆమోదం కోసం పంపిందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తూ 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో చట్టం చేయకుండా మోసం చేస్తుందన్నారు. రిజర్వేషన్లు ఇచ్చేది మత ప్రాతిపాదికన కాదని, వెనుకబడిన వర్గాలకు ఆర్థిక,రాజకీయ,సామాజిక సమాన అవకాశాలు కల్పన కోసం అన్న అంశాన్ని బిజెపి పక్కన పెడుతుందని విమర్శించారు. విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలలో సమానత్వాన్ని నిరాకరి స్తున్నదని, అందుకే బీజేపీ బీసీ రిజర్వేషన్లను పక్కన పెట్టాలని భావిస్తుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు చేస్తున్న రిజర్వేషన్ల గురించి మాట్లాడకుండా కేవలం తెలంగాణ రాష్ట్రంలో మత ప్రతిపాదికన ప్రజలను విభజించడం కోసం రిజర్వేషన్లను మతానికి పరిమితం చేస్తున్నారని విమర్శించారు. చట్ట సవరణ చేసి భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని, ఆ దిశగా బీసీ రిజర్వేషన్లకు సైతం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. బిజెపి విభజన, విద్వేష రాజకీయాలను తెలంగాణ సమాజం అంగీకరించదన్నారు. రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు సైతం బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతూ విద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై రిజర్వేషన్ల సాధనకై రాజీలేని పోరాటాలు చేయాలని కాంగ్రెస్ పార్టీకి సూచించారు.ఆ దిశగా అఖిల పక్ష రాజకీయ పార్టీలను కలుపుకొని కేంద్రం పై పోరాడా లన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం చేసే పోరాటంలో రాజిపడే ప్రసక్తే లేదన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అనిల్, . ఖయ్యూం , శ్రీశైలం , మల్లేశం ఆనంద్ ,శ్రీనివాస్, మనశ, రాజేష్ ,భాస్కర్ ,ఆరెకటక సంఘం జిల్లా అధ్య క్షులు కే రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు న్యాయం చేయాలి....

**పటాన్ చేరు మేజర్ న్యూస్**
బీసీ హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పటాన్ చేరు పట్టణంలో, కే.రాజయ్య ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ నాయకులు నిరసన దీక్షలు చేపట్టారు.బీసీ వర్గాల, ఆర్థిక, సామాజిక, అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్, పార్లమెంట్లో చట్టం తేవాలని, సిపిఎం డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన రైతు పట్టాదారులకు రైతు బీమా అవకాశం



**మెదక్ మేజర్ న్యూస్**
మెదక్ జిల్లా కొల్చారం నూతనంగా పట్టాచేసుకున్న రైతు పట్టాదారులకు రైతు బీమా చేసుకోవాలి చివరి తేదీ ఆగస్టు 13 .2025. కావలసిన పత్రాలు దరఖాస్తు ఫారం రైతు పట్టాదారుని పాస్ బుక్ జిరాక్స్ లేదా ఎమ్మార్వో తో డిజిటల్ సంతకమైన డిఎస్ పేపర్ రైతుకు సంబంధించిన అధర్ కార్డు నామిని ఆధార్ కార్డు దీనికి సంబంధించి.14. ఆగస్టు1966. ఆగస్టు2007. పుట్టిన రైతులకు మాత్రమే ఈ రైతు బీమాకు అర్హులు ఆధార్ కార్డ్ .18. సంవత్సరాలనుండి.59. సంవత్సరాలు ఉన్న రైతుకు మాత్రమే బీమా వర్తిస్తుంది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**కల్హేర్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండలం అల్లిఖాన్ పల్లి గ్రామానికి చెందిన విస్లావత్ బుజ్జి బాయి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 13,500 రూపాయల చెక్కును లబ్ధిదారులకు ఆదివారం అందజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, నారాయణ, రాములు, గణపతి, శోభన్ తదితరులు పాల్గొన్నారు

## మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**జిన్నారం మేజర్ న్యూస్:**



నల్తూర్ గ్రామంలో రాజు నూతనంగా ఏర్పాటు చేసిన క్లినిక్ మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు సమీపంలోనే వైద్య సదుపాయాలు అందించడం ప్రశంసనీయమని అభినందించారు. ప్రజల ఆరోగ్య రక్షణలో ఇలాంటి సదుపాయాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా మహా పడిపూజ

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేట లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం రాత్రి అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు అర్చకులు వేదమంత్రాలతో గురుస్వాముల గానామృతంతో ఆలయ వీధులు మారుమ్రోగాయి పడిపూజ అనంతరం తీర్థ ప్రసాదాలు అల్పాహారం స్వీకరించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ వీరశైవ లింగాయత్ ఆత్మీయ సమ్మేళనం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



ఆదివారం సిద్దాపూర్ కాలనీలోని పంచముఖ హనుమాన్ దేవాలయంలో జరిగిన శ్రీ వీరశైవ లింగాయత్ ఆత్మీయ సమ్మేళనం లో సిద్ధాపూర్ కాలనీకి సంబంధించి నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీరశైవ లింగాయత్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సిద్దాపూర్ లో లింగాయత్ సమాజం భవనం కోసం తన వంతు కృషి చేస్తానని లింగాయత్ సమాజం అభివృద్ధికై ఎల్లప్పుడూ ముందుంటానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడిగా నందిగారి సంతోష్ కుమార్ ప్రధాన కార్యదర్శి గా సురేందర్, ఉపదేషుడుగా మధు కోశాధికారి గా నర్సింహా లు ప్రచార కార్యదర్శి కళ్యాణ్ రాజు నుఏకగ్రీవగా ఏనుకోవడం జరిగింది. ఈ కార్యక్రమనికి శ్రీ వీరశైవ లింగాయత్ నాయకులు అమిశెట్టి జయప్రకాశ్ , సదాశివపేట అధ్యక్షులు గందిగే రాజు , కోశాధికారి రాచన్న,విజయ్,మాజీ కౌన్సిలర్ గుండు రవి, శ్రీ కృష్ణ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి.

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్**



కొత్తగా రిజిస్ట్రేషన్ భూములను కొనుగోలు చేసి పాసుబుక్కులు వచ్చినవారు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు సూచించారు. ఆదివారం వ్యవసాయ అధికారి రైతు వేదికలో మాట్లాడుతూ జూన్ 5 వరకు కొత్తగా పట్టాదార్ పాస్ బుక్ వచ్చిన రైతులు బీమాకు దరఖాస్తులు చివరి తేదీ ఆగస్టు 13 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 14.1966 నుండి 14 ఆగస్టు 2007 మధ్యలో పుట్టిన ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు ఉన్న రైతులు మాత్రమే బీమా చేసుకోవాలన్నారు. కుకునూరుపల్లి రైతు వేదికలో రైతు బీమా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కొత్తగా పాస్ బుక్కులు పొందిన రైతులు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ బంజారాహిల్స్ తరహా స్వాతి వెంచర్స్

**స్వాతి ప్రమోటర్స్ భవిష్యత్ తరాలకు బాటలు వేసే ప్రాజెక్టులు**

**కొండాపూర్ మండలంలో భూకర్షక పెట్టుబడుల కొత్త గమ్యం**




**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలోని మునిదేవునిపల్లి, (\sri shankapally Hills phases I, II,III)తొగరపల్లి, (new Kondapur township phase I. II) మాచేపల్లి (Rare Hills phase I .II ) గ్రామాలలో త్వరలో హైదరాబాదులోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ తరహా ప్రతిష్టాత్మక నివాస ప్రదేశాలుగా మారబోతున్నాయి. ఈ పరిణామానికి కారణం ు స్వాతి ప్రమోటర్స్ ప్రారంభించిన పర్యావరణానుకూల, హరిత గుట్టల మధ్యలో విస్తరించే ప్రీమియమ్ వెంచర్స్. భూముల విలువలు గణనీయంగా పెరుగుతున్న రీజనల్ రింగ్ రోడ్ ప్రభావం ఈ ప్రాంతం గుండా రీజనల్ రింగ్ రోడ్ త్వరలో వచ్చే అవకాశం ఉండటంతో, రియల్ ఎస్టేట్ రంగం వేగంగా కదులుతోంది. గత ఐదు సంవత్సరాల క్రితమే DTCP అప్రూవల్‌తో వెంచర్స్ రూపకల్పన చేసిన స్వాతి ప్రమోటర్స్, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ, కొనుగోలుదారులు మరియు పరిసర గ్రామ రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడేలా కృషి చేస్తోంది. ప్రతిష్టాత్మక పేర్లు చరిత్రలో నిలిచే వెంచర్స్ ప్రాజెక్టులకు ప్రతిష్టాత్మకమైన, గుర్తుంచుకునే పేర్లు పెట్టడం ద్వారా, భవిష్యత్ తరాలకు గుర్తుండిపోయేలా రూపొందిస్తున్నారు. వెంచర్ పరిసర ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీటి సదుపాయాలతో పాటు పచ్చదనం పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నారు. పెట్టుబడిదారులకు గోల్డెన్ ఛాన్స్ పర్యావరణ స్నేహపూర్వక వాతావరణం, భవిష్యత్ విలువ పెరుగుదల, మౌలిక సదుపాయాల ప్రగతి ు ఈ మూడు అంశాల కలయికతో, స్వాతి ప్రమోటర్స్ వెంచర్స్ పెట్టుబడిదారులకు 'గోల్డెన్ ఛాన్స్'గా నిలుస్తున్నాయి. "భవిష్యత్ తరాల కోసం మేము ముందుగానే ప్రణాళికలు వేస్తున్నాం. ఇక్కడి అభివృద్ధి చూసి, రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లా మారడం ఖాయం" అని నిర్వాహకులు తెలిపారు.



# దళిత మంత్రులంటే దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి గౌరవం లేదా

## ఎమ్మెల్యే దృష్టి బొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు..



**దుబ్బాక మేజర్ న్యూస్:**

ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికై మంత్రులుగా నియమితులైన దళిత బిడ్డలైన మంత్రులు దామోదర రాజనర్సింహ వివేక్ వెంకటస్వామిల పట్ల అహంకార పూరితంగా వాక్యాలు చేయడం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి తగదన్నారు. దళిత మంత్రులంటే ఎమ్మెల్యే కు అంత చులకనా అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. మంత్రులపై దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం రోజున కాంగ్రెస్ నాయకులు స్థానిక దుబ్బాక బస్టాండ్ ఆవరణలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టి ఎమ్మెల్యే దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉంటూ ప్రజల అండదండలతో నేడు మంత్రులుగా నియమితులైన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి లను వాడు వీడు అంటూ అసభ్య పదజాలం వాడుతూ కార్యకర్తల సమావేశంలో దళిత మంత్రుల పట్ల అనుచిత వాక్యాలు చేసిన కొత్త ప్రభాకర్ రెడ్డి ఆయన అహంకారాన్ని మరోసారి చూపించాడని దళితులు మంత్రులుగా పని చేయకూడదా. రాజకీయంగా ఎదగడానికి వారు అర్హులు కారా అని ప్రశ్నించారు. కార్పోరేట్ సంస్థల కు కొమ్ము కాసే కొత్త ప్రభాకర్ రెడ్డికి బడుగు బలహీనవర్గాలకు చెందిన వారు మంత్రులుగా ఎన్నికైతే జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు. తెలంగాణ లో బిఆర్ఎస్ పార్టీ మొదటి సారి అధికారంలోకి వచ్చినప్పుడు దళిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి దళితుడే అని కేసీఆర్ ప్రకటించి ప్రభుత్వం ఏర్పడగానే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి ఆరోజే దళితులను మోసం చేశారని, నేడు కేసీఆర్ బాటలోనే కొత్త ప్రభాకర్ రెడ్డి దళితులు రాజకీయంగా ఎదిగితే జీర్ణించుకోలేక పోతున్నారని, ప్రజా కార్యక్రమంలో వారిని ఏదో రకంగా ఇబ్బంది పెట్టి పైశాచికానందం పొందాలని ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి చూస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో ఇద్దరు దళితులను మంత్రులుగా ఒకరిని ఉప ముఖ్యమంత్రి గా చేసి దళితుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటుకున్నారని, ప్రజా ప్రభుత్వం లో బడుగు బలహీనవర్గాలకు పథకాలు అమలు చేస్తుంటే దుబ్బాక ఎమ్మెల్యే కు మింగుడు పడడం లేదని, ఎమ్మెల్యే తన ప్రవర్తన మార్చుకోక పోతే చరిత్రలో దళిత ద్రోహిగా నిలిచి పోతారని పేర్కొన్నారు. దళిత మంత్రులకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పకపోతే దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా ఆయనను అడ్డుకొని నిలదీస్తామని, నియోజకవర్గంలో తిరగకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళ నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి గైర్హాజరు

# అదనపు కలెక్టర్ సీరియస్

### దేవాదాయ శాఖలో నిమ్మకునీరెత్తినట్టు వ్యవహారం

### ఇదివరకే కలెక్టర్ షోకాస్ ఇచ్చినా మారని తీరు

**సంగారెడ్డి, ఆగస్టు 10: మేజర్ న్యూస్.**

సామాన్య ప్రజల సమస్యలు విని పరిష్కరించేందుకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఇప్పుడు అధికారుల నిర్లక్ష్యానికి బలైపోతోంది. ప్రజలు ఉదయం నుంచే క్యూ లైన్లలో ఎదురుచూస్తుంటే, అధికారుల మాత్రం పలు శాఖల నుండి గైర్హాజరు కావడం పై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు శాఖలకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కొన్ని వారాల క్రితం అధికారుల గైర్హాజరుపై షోకాస్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయినా పరిస్థితుల్లో మార్పు లేకపోవడం పై తాజాగా అడిషనల్ కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ప్రజల సమస్యలే ప్రాధాన్యం, అధికారులు రాకపోవడం బాధాకరం" అదనపు కలెక్టర్‌ఈసారి దేవాదాయ శాఖ అధికారుల గైర్హాజరు మరింత విమర్శలకు దారి తీసింది. శాఖలోని కొంతమంది అధికారులు నిబంధనలే లేవన్నట్లు వ్యవహరిస్తూ, ప్రజలను పట్టించుకోని తీరుతో నిమ్మకునీరెత్తినట్టు ప్రవర్తిస్తున్నారని పలువురు ప్రజలు వాపోయారు. ఫిర్యాదులు చేసినా స్పందన లేని శాఖ ప్రజలు చెబుతున్న వివరాల ప్రకారం, దేవాదాయ శాఖలో... ఫైళ్ల క్లియరెన్స్ కోసం నెలల తరబడి తిప్పిస్తున్నారు. అధికారుల స్పందన లేకపోవడం వలన ధూప దీప నైవేద్య పథకం సహా పలు పథకాలు నిలిచిపోయాయి. కొంతమంది అధికారులపై అవినీతి ఆరోపణలు ఉన్నప్పటికీ, చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. హుండీల నిర్వహణ, ఆలయ పునఃనిర్మాణాలపై కూడా పారదర్శకత లేకపోవడాన్ని కొన్ని ఆలయ కమిటీలు ప్రశ్నించాయి.

పౌరసేవల పట్ల అలసత్వం ప్రజల్లో ఆగ్రహం

ప్రజలు అందరూ ఒకే మాట చెబుతున్నారు "ప్రజల కోసమే ప్రజావాణి. కానీ అక్కడే ప్రజలు ఎదురుచూస్తుంటే, అధికారులు రావకపోతే ప్రభుత్వ పథకాలే నిర్వర్థకంగా మారతాయి. ఈ అలసత్వంపై కఠిన చర్యలు తీసుకోవాలి."

**అధికారుల తీరుపై విచారణకు ఆదేశాలు?**

అదనపు కలెక్టర్, ప్రజావాణిలో గైర్హాజరు అయిన శాఖల జాబితాను సమీక్షించి, వారి పై నివేదికను కలెక్టర్‌కి అందజేయనున్నట్లు సమాచారం. ఇందులో దేవాదాయ శాఖ ప్రాధాన్యంగా ఉండే అవకాశం ఉంది.

**మాట మాటకి మరుగున పడకూడదు**

ప్రజా సేవ కోసం ఉన్నతాధికారులు తీసుకునే నిర్ణయాలు కేవలం మెమో లకు మాత్రమే పరిమితమవుతుంటే, క్రింద స్థాయి అధికారులు తలదించుకోవాల్సిన పరిస్థితి తప్పదు.

## మంత్రులకు కొత్త ప్రభాకర్ రెడ్డి వెంటనే

# బహిరంగ క్షమాపణ చెప్పాలి

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకట్ స్వామి గౌడ్.. జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్...




**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక నియోజకవర్గం టిఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఇటీవల దళిత మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అహంకారపూరిత మాటలు మాట్లాడటం మానుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆదివారం రోజున వారు మాట్లాడుతూ గతంలో 10 పది సంవత్సరాలు బిఆర్ఎస్ అధికారంలో ఉండి పందికొక్కుల తిని బలిసిన మీరు మా నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని అర్థరహితమైన మాటలు మాట్లాడటం సిగ్గు చేటన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కలెక్టర్ తో కాళ్లు మొక్కించున ఘనత మీది కాదా అని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో దుబ్బాక నిధులని సిద్దిపేటకు తరలిస్తుంటే ఎంపీగా ఉండి నీవేంచేసావు అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో కోట్ల సంపాదించి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓటుకు రూ. 2 వేలు ఇచ్చి గెలిచిన నువ్వు రాష్ట్ర దళిత మంత్రులని విమర్శిస్తావా రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య నియోజకవర్గంలో ఎమ్మెల్యేతో తిరుగుతూ ఎమ్మెల్యే చెప్పిన మాటలు వింటూ అధికారులను బెదిరిస్తూ పబ్బం గడుపుతున్నారు. కొందరు అధికారులు బిఆర్ఎస్ పార్టీ ఇంకా అధికారంలో ఉందని భ్రమాలో ఉన్నారని ఎద్దేవచేశారు. ప్రభుత్వ పథకాలను మెదక్ జిల్లా కలెక్టర్ ప్రజలకు వివరిస్తున్న క్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ పై కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనుక కు తీసుకోవాలన్నారు. లేకుంటే మేము నీవు నియోజకవర్గంలో ఎక్కడ తిరిగేకుండా చేస్తాం ఖబర్దార్ కొత్త ప్రభాకర్ రెడ్డి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్ సీనియయర్ నాయకులు భూమయ్య సురేందర్ రెడ్డి బాల్తే వెంకటేశం బీమ్ రావు నర్సింహారెడ్డి వీరారెడ్డిపల్లి బాల గౌడ్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ హైమద్ మహిళా పార్టీ అధ్యక్షురాలు సుమలత పున్నవ్వ సత్యనారాయణ దొమ్మట రాములు బాలరాజు పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ జైపాల్ రెడ్డి

**నిజాంపేట్ మేజర్ న్యూస్**



సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామానికి చెందిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి కుమారుని వివాహం హైదరాబాద్ కొంపల్లి పీఎస్ఆర్ గార్డెన్ లో ఆదివారం జరగగా ఆ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ జైపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ కల్హేర్ మండల రైతుబంధు అధ్యక్షులు దుర్గారెడ్డి పిఏసిఎస్ చైర్మన్ సంగారెడ్డి బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

### రైస్ మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నిజాంపేట్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన రాజు నూతనంగా ఏర్పాటు చేసిన రైస్ మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆదివారం హాజరై నూతన రైస్ మిల్లు ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ ఆంజనేయులు సెట్, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీలు సాయి రెడ్డి, రమేష్, ఖేడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకల గోపాల్, మాజీ సర్పంచ్ నవాబ్ పటేల్, మాజీ ఎంపీటీసీ దత్తు నాయకులు సుభాష్, కోణం అంజయ్య బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

### సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి:

**మెదక్ మేజర్ న్యూస్ సూర్య....**



మెదక్ జిల్లా కొల్చారం మండలం అంసాన్ పల్లి లోని గొలుపుల మహేష్ గత ఆరు నెల క్రితం పోతాం శెట్ పల్లి పెట్రోల్ పంపు దగ్గర జరిగిన విద్యుత్ ప్రమాదంలో గాయపడి ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందడం జరిగింది అట్టి దవాఖాన కర్చుల నిమిత్తం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారు సిఎంఆర్ఎఫ్ ద్వారా 60 వేల రూపాయల చెక్కును ఆదివారం కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో లబ్ధిదారునికి అందించడం జరిగింది ఈ కార్యక్రమాం లో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్. రంగంపేట తాజా మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్ మండల ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచ్ పట్లూరి రాంరెడ్డి మాధవి శ్రీశైలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాందాపూర్ జనార్ధన్ రెడ్డి అంజగౌడ్. అంసన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల నర్సింలు రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గోంద కృష్ణ సీనియర్ నాయకులు వెంకట్ గౌడ్ గోపి గారి రమేష్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొమ్ముల రవీందర్ గౌడ్. సత్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రమాద బాధితునికి ధైర్యం చెప్పిన..కాట సుధారాణి..

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు మండలం లక్డరం గ్రామానికి చెందిన ఆంజనేయులు గౌడ్, ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గుర్రై, పెనేషియా మెరీడియన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కాటా సుధా రాణి ఆస్పత్రికి వెళ్లి ఆయనను



పరామర్శించారు. ఈ సందర్భంగా కాట సుధా రాణి మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఆంజనేయులు గౌడ్ త్వరగా , ఆ భగవంతుని ఆశీస్సులతో కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు భీమా 2025 పథకానికి రైతులు దరఖాస్తు చేసుకోగలరు

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

.వ్యవసాయమే జీవనోపాధిగా ఉన్నట్టి రైతు కుటుంబంలో రైతు మరణించినట్లు అయితే, అతడు/ఆమె కుటుంబ సభ్యులు తమ దైనందిన అవసరాలకు ఆర్థిక సమస్యల్లో చిక్కు కొనిపోకుండా ఆర్థిక సుస్థిరతను కలిపించు టకొరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భీమా పథకాన్నిఅమలుచేస్తుంది . దీనిలో రైతుల తరుపున ప్రీమియం రుసుము ప్రభుత్వమే ఎల్ఐసి కి చెల్లిస్తుంది. ఇదేనా కారణం తో రైతు భీమ లో నమోదు చేసుకున్నరైతు మరణించినట్లయితే ప్రభుత్వం ఎల్ఐసి వారి ద్వార 5,00,000 రూపాయలు నామినీ కి అందించడం జరుగుతుంది. 2018 నుండి ఇప్పటి వరకు సంగారెడ్డి జిల్లాలో రైతు భీమ నమోదు చేసుకొని మరణించిన 9920 రైతు కుటుంభాలకు మొత్తం రూపాయలు 496 కోట్లు, ఒక్కోరైతు కుటుంబానికి 5,00,000 రూపాయలు చోప్పున చెల్లించడం జరిగింది.కొత్తగా పట్టాపాస్ బుక్ లు వచ్చిన 19224 రైతులు మరియు ఇప్ప టి వరకు రైతు బీమా చేసుకొని వారిలో 18-59 సంవత్సరాల వయస్సు గల రైతులు పథకానికి దరఖాస్తు చేసుకోగలరు.ఈ సంవత్సరం రైతు భీమా (2025) పథకానికి, 05-06-2025 నాటికి భూభారతి పోర్టల్లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారు పాస్ బుక్ ఉన్న మరియు 18 నుండి 59 సంవత్స రాల వయస్సు (పుట్టిన తేదీ 14-08-1966 నుండి 14-08-2007 వరకు, రెండు తేదీలు కలుపుకొని) ఉన్న రైతులు మాత్రమే అర్హులు.రైతులు స్వయంగా వచ్చి తమ క్లస్టర్ రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి 1). రైతు బీమా దరఖాస్తు ఫారం. 2). పట్ట పాస్ బుక్ జిరాక్స్ 3). రైతు ఆధార్ కార్డ్ జిరాక్స్ 4). నామిని ఆధార్ కార్డ్ జిరాక్స్ ఇచ్చి తేది 13.8.2025 లోగా దరఖాస్తు చేసుకోగలరు. రైతు కి బదులు గా వేరే ఎవరు దరఖాస్తు ఇచిన తీసుకోబడదు. అని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.

# బిజెపి ద్వంద వైఖరి విడనాడాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య

## రిజర్వేషన్ లకు మతం రంగు పూయకూడదు..

## సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత బిజెపికి లేదు.

## తెలంగాణ బిజెపి ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.

## పటాన్ చెరు లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన.



**పటాన్ చెరు మేజర్ న్యూస్**

పార్లమెంటులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చట్టం తేవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య డిమాండ్ చేశారు. ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ను పార్లమెంటులో వెంటనే పెట్టి ఆమోదం చేయాలని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య మాట్లాడుతూ బీసీల పట్ల బిజెపి ద్వంద వైఖరి అవలంబిస్తుందని, సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని ఆయన ఘాటుగా విమర్శించారు, తెలంగాణ రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని, బీసీలకు తక్షణమే 42 శాతం రిజర్వేషన్ కోసం పార్లమెంటులో చట్టం తేవాలని ఆయన డిమాండ్ చేశారు, బీసీల గురించి సామాజిక న్యాయం గురించి బిజెపి పదే పదే మాట్లాడుతుందని, ఏ రోజు కూడా దేశంలో వెనుకబడిన తరగతుల కోసం కానీ, ఎస్సీ, ఎస్టీల కోసం కానీ, మహిళల కోసం కానీ మాట్లాడిన సందర్భాలు లేవని ఆయన ఆరోపించారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్ లో ముస్లిం లకు రిజర్వేషన్ అమలు చేస్తూ తెలంగాణలో వద్దనడం సిగ్గుచేటని విమర్శించారు. రిజర్వేషన్లకు మతం రంగు పూయడం కరెక్ట్ కాదని హితవు పలికారు. ప్రతిదానికి మతం రంగు వేయడం బీజేపీ కి అలవాటైపోయిందని, తక్షణమే 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించకపోతే దేశమంతా సిపిఎం ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వాజిద్ అలీ, నాగేశ్వరరావు, అర్జున్, సురేష్ ,శ్రీధర్, పెంటయ్య, నాగులు భాషా, రమేష్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బదిలీలు కొందరికేనా...?

**కొండాపూర్ మేజర్ న్యూస్**

ప్రభుత్వ అధికారులను ఉద్యోగరీత్యా ఒకచోటి నుండి మరోచోటికి ప్రభుత్వ అధికారులను బదిలీలు చేయడంసర్వసాధారణం..కానీ మండలంలో ఎంపీడీవో కీలకమైన పరిపాలన విభాగంలో అభివృద్ధి పనులకు వర్క్ ఆర్డర్లు, పే ఆర్డర్లో, మాస్టర్ రోల్స్ అప్లోడ్ చేయడం సహాయక పాత్ర పోషిస్తుంది అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ (ఏ పి ఓ) ఈ అధికారి కొన్ని సంవత్సరాలుగా స్థానికంగానే కొనసాగుతున్నారు. వీరికి బదిలీలు ఉండవా?

# నేడు విద్యుత్ నిలిపివేత

**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్:**

సదాశివపేట 132 కెవిఎ కు సంబంధించి మరమ్మతులు చేయుచున్నారు సందర్భంగా సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ బాలకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులందరూ గమనించి తమ సహకరించాలని ఆయన కోరారు.

# రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్:**

రైతు బీమా పథకానికి అరులైన రైతులందరూ దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అనితారెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 05 జూన్ 2025 నాటికి భూభారతి సైట్ లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారులు అర్హులన్నారు. ఈ పథకానికి 18 ఏళ్ల నుండి 59 సంవత్సరాలు నిండి 14-08-1966 నుంచి 14-08-2007 వరకు రెండు తేదీలు కలుపుకొని ఉన్న రైతులు మాత్రమే అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు రైతు ఆధార్ కార్డు, పట్టా పాసుబుక్, రైతు బీమా ఫారం, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లతో ఈనెల 12వ తేదీలోగా సంబంధిత ఏఈఓలను సంప్రదించాలని కోరారు.

# ఈనెల 13లోపు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి.

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

## జిల్లా వ్యవసాయ అధికారి ఏ దేవకుమార్



ఈనెల 13లోపు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి అని జిల్లా వ్యవసాయ అధికారి ఏ దేవకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.తమ కొత్త పట్టా పాస్‌బుక్‌లతో ఈనెల 13లోపు రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసా యశాఖ సూచించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి, జూన్ 5 వరకు కొత్త పాస్‌బుక్‌లు పొందిన రైతులు రైతుబీమా పథకం-2025 పాలసీలో చేరడానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏఈవోలు రైతుబీమా వివరాల నమోదు కార్యక్రమాన్ని చేపడతారని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు

# మధ్యాహ్న భోజనానికి రూ. 2.85 కోట్లు నిధుల విడుదల

## ఏప్రిల్, జూన్ నెలల గౌరవ వేతనాల చెల్లింపుకు మార్గం సుళువు

**సంగారెడ్డి, ఆగస్టు 10:మేజర్ న్యూస్.**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరఫరా చేస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,85,04,563 నిధులను విడుదల చేసినట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ నిధులు సంగారెడ్డి జిల్లాలో 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం ఉపయోగించబడతాయని తెలిపారు. ప్రధానంగా వంట సామాగ్రి ఖర్చులు, వంట సహాయకుల ఏప్రిల్ మరియు జూన్ నెలలకు గౌరవ వేతనాల చెల్లింపుకు ఈ నిధులు ఉపయోగించనున్నారు.“విడుదలైన నిధులను త్వరలోనే సంబంధిత పాఠశాలల ఖాతాల్లో జమ చేయనున్నాం. త్వరితగతిన నిధులు అందేలా చర్యలు తీసుకుంటున్నాం,” అని డి ఈ ఓ వెల్లడించారు.ఈ నిధుల విడుదలతో వంట సహాయకులు, పాఠశాలల నిర్వహణ బావుటాగా కొనసాగుతుందని, మధ్యాహ్న భోజన పథకంలో ఎటువంటి ఆటంకం లేకుండా విద్యార్థులకు సకాలంలో భోజనం అందుతుందనే విశ్వాసం వ్యక్తమవుతోంది.